మత్స్య ఉత్పత్తుల ఎగుమతికి కేంద్రం ప్రోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మత్స్య ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సాహం, సహకారంపై కేంద్ర మంత్రులు రాజీవ్ రంజన్ సింగ్, జార్జ్ కురియన్ ల ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్ లో శుక్రవారం ఉదయం జాతీయ సదస్సు జరిగింది. భాగస్వామ్యమైన దేశంలోని వివిధ మత్స్య ఉత్పత్తుల వ్యాపార సంస్థల నిర్వాహకులు, వివిధ విభాగాల ఉన్నత అధికారులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఫిషరీస్ సెక్రటరీ అభిలాష్ లిఖి, జాయింట్ సెక్రటరీలు సాగర్ మెహ్రా, నీతూ కుమారి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఫిషరీస్ జేడీ విజయ, ఇతర అధికారులు పాల్గొని మత్స్య ఉత్పత్తుల ఎగుమతిపై సుదీర్ఘంగా చర్చించారు.

'బౌ' బోయ్ ఏయూ..!

పశువుల సంచారం... కుక్కల స్వైర విహారం
క్లాస్ రూమ్‌నూ వదలని వైనం...
ఏడుగురుపై కుక్క దాడి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పశువుల సంచారం, కుక్కల స్వైర విహారంతో యూనివర్సిటీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. క్లాస్ రూమ్‌లోకి సైతం కుక్కలు చొరబడేలా పరిస్థితి చోటు చేసుకుంది. ఓ కుక్క దాడిలో వర్సిటీలోని ఒక ఫ్యాకల్టీ, ఆరుగురు విద్యార్థులు మొత్తం ఏడుగురు బాధితులయ్యారు.

మహిళా ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహం వద్ద ఈ కుక్కలు బెడద వల్ల విద్యార్థులు బయటికి రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. వసతిగృహం మెస్ వద్ద మిగిలిన ఆహార పదార్థాలు కుక్కలకు పడవేయడంతో పదుల సంఖ్యలో అక్కడ కుక్కలు దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు ఆ వసతి గృహంలో అనేక సమస్యలు తిష్ట వేశాయని విద్యార్థినులు చెబుతున్నారు. వాష్ రూమ్‌లలో నీరు రాక అవస్థలు పడుతున్నామని, మెనూ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని వారు వాపోయారు. ప్రతిరోజు పుల్లటి సాంబారు వడ్డిస్తున్నారని, ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండటం లేదని దీంతో ఆహార పదార్థాలు ఎక్కువగా వ్యర్థమవుతున్నాయని చెప్పారు. ఎక్కువ మొత్తంలో ఆహార పదార్థాలు పారవేయడం వల్ల అక్కడి పరిసరాల్లో కుక్కలు అధికమవడానికి కారణమైందని చెబుతున్నారు.

ఇక ఇంజనీరింగ్ కళాశాల అల్గారిథం భవనం వద్ద కుక్కలు, పశువులు పదుల సంఖ్యలో సంచరించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు

అంతస్తులలోని క్లాస్ రూము కాంపౌండ్‌లో కూడా కుక్కల బెడద అధికంగా ఉంటుందని చెబుతున్నారు. ఇటీవల క్లాస్ రూముల్లో సైతం కుక్కలు

సంచరిస్తున్నాయని చెప్పారు. ఇటీవల ఓ కుక్క ధాటికి ఓ మహిళ ఫ్యాకల్టీ సహా ఆరుగురు విద్యార్థులు గాయాలు పాలయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు. వారంతా ఇప్పటికీ కుక్క కాటుతో ఇంజక్షన్లు వేయించుకుంటున్నామన్నారు. ఏడాదికి రూ.2 లక్షలు ఫీజులు చెల్లిస్తూ తమ పిల్లలను ఇక్కడ కళాశాలకు పంపుతుంటే ఇక్కడి పరిస్థితి ఈ స్థాయికి దిగజారి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. టాయిలెట్‌ల్లో కూడా అనేక సమస్యలు ఉన్నట్టు తమ పిల్లలు చెబుతున్నారని ఇకనైనా యూనివర్సిటీ పెద్దలు ఈ విషయంలో జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులకు తమ గోడు చెప్పుకోవడానికి పిల్లలు వెనకాడి తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వర్సిటీ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి కుక్కలు, పశువుల సమస్యను పరిష్కరించాలని, అదే విధంగా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, వాష్ రూమ్‌ల్లో సమస్యలు సరిదిద్దాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

బెహరాని కలిసిన జోన్-8 అసిస్టెంట్ మెడికల్ అధికారి

విశాలాంధ్ర - గోపాలపట్నం: జీవీఎంసీ జోన్ 8 అసిస్టెంట్ మెడికల్ అధి కారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అప్పలనాయుడు వైసీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమంలో జోన్ 8 శానిటేషన్ సూపర్వైజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన డీజిల్ పెట్రోలు, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి

ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించాలని 59వ వార్డు ములగాడ కాలనీ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న రైతు బజార్లో గోడపత్రికను విడుదల చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కరపత్రాలు కూడా పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, పోతిన రాము, సిహెచ్ పాత్ర, వై.కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహంతి నియామకం హర్షదాయకం

విశాలాంధ - పెందుర్తి: వైసీపీ శిష్టకరణాల సామాజిక సంఘం అధ్యక్షునిగా పార్వతీపురానికి చెందిన ఎస్ఎన్‌కే మహంతి నియామకం హర్షదాయకమని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవింద్ పట్నాయక్ పేర్కొన్నారు. మహంతి అధ్వర్యంలో శిష్టకరణాలు ఐకమత్యంగా సాగి సామాజిక వర్గానికి ప్రత్యేక గుర్తింపు సాధిస్తారన్నారు. మహంతిని అధ్యక్షునిగా నియమించిన వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శిష్టకరణాలు అందరూ జగన్‌తోనే ఉన్నారని గోవింద్ పట్నాయక్ తెలిపారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - భీమిలి: జూనియర్ సివిల్ జడ్జ్ చేతుల మీదుగా భీమునిపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భీమునిపట్నం నాగేశ్వరరావు చేతులమీదుగా వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలు న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, న్యాయవాదులు గుమస్తాలకు, కక్షిదారులకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణం కోసం ఈ కార్యక్రమమును చేపట్టిన భీముని పట్నం బార్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్య క్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షులు ఎం.వి.పార్వతీశం, కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్, న్యాయవాదులు పోలిశెట్టి వెంకటేశ్వరరావు, బాల భాస్కర్, ఏపీపీ రవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, కర్రి సత్తిబాబు అడవివరం కోఆపరేటివ్ సొసైటీ వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు అప్పలస్వామి మాట్లాడుతూ

వినాయకుని మట్టి ప్రతిమలకు పూజ చేసి పర్యావరణాన్ని కాపాడి ఆ దేవదేవుడైన వినాయకుని కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడివరం కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు బంటుబిల్లి మహేశ్వరరావు, బోర ప్రసాద్ రెడ్డి, మజ్జి ధర్మ, లండ రమణ, సిరిపురపు కృష్ణ, సిడగం తాతబాబు, కంపర గణేష్, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్: యండాడ జనసేన పార్టీ కార్యాలయంలో మట్టి వినాయకుని ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్ వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడుకునేలా మట్టి వినాయకుడ్నే పూజిద్దామని పిలుపునిచ్చారు.

వరద బాధితులకు సీపీఐ బాసట

విశాలాంధ్ర - గాజువాక : వరదల వల్ల నిరాశ్రయులైన విజయవాడ ప్రజానీకానికి సీపీఐ బాసటగా నిలిచింది. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం గాజువాక సీపీఐ నియోజక వర్గ సమితి చిన గంట్యాడలో వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ నిర్వహించింది. ప్రజల నుంచి 11,600 రూపాయలను సేకరించి సీపీఐ జిల్లా సమితికి అందజేసింది. సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వరదల ప్రళయానికి విజయవాడ ప్రజలు నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకోవడం కోసం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.ఆనంద్, కె.పోతన్న, కెంగువ అచ్యుతరావు, అప్పారీ విష్ణు మూర్తి, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పిల్లా పద్మ పాల్గొన్నారు.

మల్కాపురం: ఆగస్టు 30, 31 తేదీలలో తుఫాను వలన విజయవాడ ప్రజలపై విరుచుకుపడిన ప్రకృతి వరదలలో నష్టపోయిన ప్రజలను మానవతా దృక్పథంతో ఆదుకుందాం రండి అన్న నినాదంతో సీఎం సహాయ నిధికి తమ వంతు సహాయంగా శుక్రవారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న 40, 63వ వార్డు పరిధిలో సీపీఐ విరాళాలు సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ,

సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, బి.వెంకట్, వై.కనకేశ్వరరావు, రంగే అప్పారావు, సిహెచ్ పాత్ర తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: కని విని ఎరుగని వరదలలో చిక్కుకొని బిక్కు బిక్కు మని గడుపుతున్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై.రాంబాబు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు వరద బాధితులకు విరాళాల సేకరణ కార్యక్రమం జీవీఎంసీ 97వ వార్డు బర్ధన్ నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం చేపట్టారు పెందుర్తి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి

విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతమని కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ప్రజలందరూ ముందుకు వచ్చి విరివిగా విరాళాలు ఇచ్చి బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు అన్నపూర్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నాయకుల పిలుపునకు స్థానికులు సానుకూలంగా స్పందించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - మల్కాపురం: హెచ్‌పీసీఎల్ విస్తరణ పనులలో పనిచేస్తున్న ప్రముఖ సంస్థలు ఎలాం ఆర్యుఎఫ్ కంపెనీలో సబ్ కాంట్రాక్టర్, కాంకర్డ్ ఇంజనీరింగ్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించకపోగా వారి శ్రమ దోపిడీ చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ

హెచ్‌పీసీఎల్ లేబర్ కాంట్రాక్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ భోగవిల్లి నాగభూషణం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 11: 00 గంటలు పని చేయించుకుంటూ కార్మికులను బానిసలుగా చూస్తున్నారని జీవో రేటు ఇవ్వటం లేదన్నారు. రోజుకి ఎనిమిది గంటల కంటే ఎక్కువ పని చేయించుకున్నా ఓవర్ టైం కూడా ఇవ్వట్లే దన్నారు. దీనిపై ఇంజనీరింగ్ యాజమాన్యంతో దఫా దఫాలుగా మాట్లాడినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఎల్ఎన్‌టి యాజమాన్యంతోను హెచ్పీసీఎల్ డిప్యూటీ హెచ్ఆర్ మేనేజర్ కాళీ ప్రసాద్‌కి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ తాతబాబు, వై.నరసింహ యాదవ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం కాలనీలో ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్థానిక 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలో రాజుల పాలెం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి 87వ వార్డు కార్పొరేటర్ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎలమంచిలి పరిశీలకుడు బొండా జగన్, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, 87వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజ్యం రాజు, జాన్ రమేష్, బివిఆర్ రాజు, ఐ.శ్రీనివాసరాజు, ఎస్.రామరాజు, జి.సత్యనారాయణ రాజు అశోక్ వర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ మాజీ ఎంఎల్ఏ , ఉభయ గోదావరి జిల్లా కార్యదర్శిగా పనిచేశారని సిపిఎం నాయకులు సిహెచ్.నారా యణరావు అన్నారు. నిబద్ధత కలిగిన నాయకులు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేద ప్రజానీకం కోసం తుది శ్వాస విడిచే వరకు పోరాడారన్నారు. పేద ప్రజల కష్టాలు తీరాలంటే సోషలిజం మార్గం అని నమ్మి పోరాడారని, ఆయన ఆశయ సాధనకోసం పని చెయ్యడమే ఆయనకు ఇచ్చే నివాళి అని స్టీల్ ప్లాంట్ సిపిఎం ఆఫీసులో జరిగిన సంతాప సభలో ముందుగా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి శ్రీనివాస రాజు, యు రామస్వామి, యుటీ దాస్ , టీవీక్ రాజు , మహేష్ , కృష్ణారావు, ఓవి రావు , నమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటేనే సమర్థంగా పనిచేయగలగుతారన్నారు. నగర పోలీసు కుటుంబ సభ్యులకు కే.జి.హెచ్ ఆసుపత్రి వారి సహకారంతో కే.జి.హెచ్ ఆసుపత్రి నందు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు.

శిబిరాన్ని కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించి ప్రసంగించారు. ఈ శిబిరం పోలీసు సిబ్బందికి వైద్యపరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఇప్పటికే విశాఖ నగర పోలీసులు సుమారు 3500 మంది సిబ్బందికి కే.జి.హెచ్ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అవసరమైన చికిత్స, మందులు అందించడానికి కృషి చేసిన సిపి, పోలీసు కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షల చేయించవలసిన ఆవశ్యకత గుర్తించి గత మూడు రోజులుగా వైద్యపరీక్షలు చేయించడంలో భాగముగా మొదటి రోజు 57 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది.

పర్యావరణాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యత

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పీఎం పాలేం: పర్యావరణాన్ని కాపాడుకోవడం పౌరులందరి సామాజిక బాధ్యతని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ మిథిలాపురి లేఅవుట్‌లో ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా, పీఎం పాలెంలో కెవీఆర్ కేటరర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతిని కాపాడుకుంటే విజయవాడ వరదల వంటి ఉపద్రవాలు ఎదురుకావన్నారు. కూటమి ఘన విజయం తర్వాత వచ్చిన మొదటి పండగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకటరావు, నొడగల అప్పారావు, ఎన్.స్వామి, సాంబాబు, గరే గుర్నాథ్, పోతిన శివ, బి.రమణ, ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈశ్వర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర నగర్ పార్క్ సందర్శించిన ఎమ్మెల్యే

జీవీఎంసీ 7వ వార్డు స్వతంత్ర నగర్ పార్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. పార్కులో కొట్టేసిన చెట్లను తొలగించక పోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించారు. టాయ్‌లెట్‌ల తాళాలు వేసి ఉంటే ఎలా అని ప్రశ్నించారు. పార్కు ఎక్కువమందికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని కూడా పరిశీలించారు.

వాగ్దేవి విద్యా మందిరం పాఠశాలలో కరాటే శిక్షణ

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో గంభీరం వాగ్దేవి విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు కరాటే శిక్షణ నిర్వహిస్తున్నామని పాఠశాల యజమాన్యం తెలిపారు. ప్రస్తుత

సమాజంలో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు వ్యాయామం, కరాటే మొదలగునవి విద్యార్థులకు చాలా ముఖ్యమని వాగ్దేవి విద్యా మందిర్ పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ తెలిపారు. పాఠశాలలో వారానికి 3 రోజులు పాటు కరాటే శిక్షణా తరగతులను నైపుణ్యత కలిగిన కోచ్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తు న్నామని అలాగే వారంలో యోగా, భగవద్గీత, పాఠ్యాలను విద్యార్థులకు అభ్యసిస్తున్నామని రాధాకృష్ణ తెలిపారు.

టీడీపీ నేత ఒమ్మి సన్యాసిరావు నుండి తనకు రక్షణ కల్పించాలి

కోడలు విశాఖ సిపికి ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం యాదవ సంఘం అధ్యక్షుడు, టిడిపి నాయకుడు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు అదనపు కట్నం కోసం కోడలిని వేధిస్తున్నారని, సన్యాసిరావు కోడలు రోహిణి తమకు రక్షణ కల్పించి, సత్వర న్యాయం చేయాలని విశాఖ సిపిని కలిసి వేడుకున్నారు. కోటి రూపాయల అదనపు కట్నం తేవాలని చిత్ర హింసలు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఒమ్మి సన్యాసిరావు వలన తమ కుటుంబానికి ప్రాణహాని ఉంది అని అన్నారు. మామ వేధింపుల వలన మా నాన్న బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారని, అధికారం అండతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తానిచ్చిన ఫిర్యాదులో రోహిణి మీడియాకు తెలిపారు. పైగా తన క్యారెక్టర్‌ను తప్పుగా చిత్రీకరిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఆడపిల్ల పుట్టిందని అత్తింటికి రావొద్దంటున్నారని రోహిణి పోలీసులకు తెలియజేశారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - ఆనందపురం: వినాయక ఉత్సవాలు శనివారం నుండి మొదలుకానున్నందున మండపాలు వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించి వినాయక ఉత్సవాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, మండపానికి, విగ్రహానికి, విద్యుత్, డీజే, బాణసంచా సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకోవాలని, అనుమతులు లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిరుద్యోగ యువతకు పోర్టు సహకారంతో శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు విశాఖపట్నం పోర్టు అథారిటీ, సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీటైం అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్)లు సంయుక్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఇప్పటికే మూడు బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకుని చెన్నై హైదరాబాద్‌లలోని ప్రముఖ సంస్థలలో ఉపాధి పొందారు. తాజాగా 4,5 బ్యాచ్‌ల విద్యార్థులు సైతం శిక్షణ పూర్తి చేసుకున్నారు. రెండు బ్యాచ్‌లలో కలిపి 50 మందికి శిక్షణ పూర్తవగా వారిలో 85 శాతం మందికి ఉపాధి లభించింది. సిఎన్‌సి మెషీన్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్లుగా పలువురు విద్యార్థులు చెన్నై, హైదరాబాద్‌లలోని ప్రముఖ సంస్థలలో ఉపాధిని పొందారు. పోర్టు పరిపాలనా భవనంలోని మంథన్ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వీరికి పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 85 శాతం ఉపాధి పొందడంపై సెమ్స్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పోర్టు, సెమ్స్‌కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణు గోపాల్ మీడియాకు తెలియజేశారు.

గరే గురునాథ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమాలు పంపిణీ

విశాలాంధ్ర - పీఎం పాలెం: మట్టి వినాయకుల ప్రతిమలను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా జీవీఎంసీ ఆరో వార్డు పీఎం పాలెం సమీపంలో ఉన్న కె.వి.ఆర్ క్యాటరింగ్ సంస్థ నందు టిడిపి జిల్లా పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు, కెవిఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్ ఆధ్వర్యంలో 600 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన చేతుల మీదుగా వినాయక ప్రతిమలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ వినాయక చవితి తెలియజేస్తూ కాలుష్య రహిత పండగ వాతావరణం నిర్వహించుకునేందుకు ప్రజల ందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక ప్రతిమలు మూలంగా నీరు కాలుష్యంగా మారి అనేక జలరాశులు మరణిస్తాయని కనుక పర్యావరణానికి హాని కలిగించే పనులను నిషేధించి చక్కనైన మట్టితో తయారుచేసిన గణపతులను పూజించాలని తెలిపారు. అటువంటి సందర్భంలో గురునాథ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కెవిఆర్ క్యాటరింగ్ అధినేత టిడిపి విశాఖ పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితి పర్వదినం నాడు పీఎం పాలెం సమీపంలో ఉన్న కెవిఆర్ క్యాటరింగ్ సంస్థ నందు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా విగ్రహాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలందరూ నీటిలో మునిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను పూజించి కాలుష్య రహిత పండుగ వాతావరణంలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు టిడిపి ఇంచార్జి యార్లగడ్డ జీవన్ కుమార్, ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారా యణ, టిడిపి సీనియర్ నాయుకులు మొల్లి లక్ష్మణ రావు, 7వ వార్డు టిడిపి అధ్యక్షులు పిల్లా వెంకట రావు, రాష్ట్ర టిడిపి బిసి వైస్ ప్రెసిడెంట్ గొల్లంగి ఆనంద్ బాబు, కొప్పాక రామకృష్ణ, కొల్లి బాబ్జి, తెర్లి నాగేశ్వర రావు, పెంటకోట బాబ్జేలు, అబ్దుల్ బాషా, కంచుకర్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ సాంకేతికతతో ఇ-గవర్నెన్స్ మెటా భాగస్వామ్యం

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్తూ, తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ (ఐటి, ఈసి) శాఖతో రెండు సంవత్సరాల కోసం భాగస్వామ్యం చేసుకున్నట్లు మెటా ఈరోజు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఇ-గవర్నెన్స్ మరియు పౌర సేవలను మెరుగుపరచడానికి ఏఐ వంటి తాజాగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో ప్రభుత్వ అధికారులు మరియు పౌరులకు సాధికారత ఇస్తుందని మెటా ఇండియా పబ్లిక్ పాలసీ హెడ్ శివనాథ్ తుక్రాల్ చెప్పారు.

బిజీఎంఐను అందుబాటులోకి తీసుకువచ్చిన డాల్బీ అట్మోస్

విశాలాంధ్ర - విశాఖపట్నం: డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు, భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ బాటిల్ గ్రౌండ్స్ మొబైల్ ఇండియా బిజీఎమ్ఐలో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్తలు క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ అరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మోడ్‌లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలోని డాల్బీ అట్మోస్-అందుబాటులో ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాల వినియోగదారులు డాల్బీ అట్మాస్‌లో బీజీఎంఐని మరింత చక్కగా ఆస్వాదిస్తారు. దీనితో మొబైల్ ప్లేయర్‌లు డాల్బీతో తమ అభిమాన గేమ్‌ను మరింత ఎక్కువగా ఇష్టపడతారని క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ సెద్దార్థ్ మెర్రోత్రా చెప్పారు.

శిరిడి సాయి సెల్ కార్నర్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జంక్షన్ వేములవలసలో శ్రీ షిరిడీ సాయి సెల్ కార్నర్ వద్ద శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసారు. సెల్ కార్నర్ యజమాని మేడిశెట్టి .రాంజీ ఆర్థికసాయంతో సమకూర్చిన సుమారు 1000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమలకు ప్రతి ఏడాది పంచి పెడుతున్నామన్నారు పర్యా వరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలని వాడాలని సూచించారు తన వంతు బాధ్యతగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అలాగే జై జవాన్ ఫౌండేషన్ కుప్ప రాజశేఖర్ రామలక్ష్మి శ్రీను ఆధ్వర్యంలో 200 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆనందపురం కూడలిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సినగం చిన్న రామారావు, ఏఎంసీ డైరెక్టర్ రౌతు శ్రీను, చెన్నా కన్వెన్షన్ అధినేత చెన్నా .వెంకటేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పతివాడ నరసింగరావు, హరీష్, రామారావు, సతీష్, కోరాడ సూరిబాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్, ఓజెన్ అనధికారిక వినియోగంపై చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర- విశాఖపట్నం: భారతదేశపు ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ ఫిట్టింగ్‌లు సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రదాత, ఓజోన్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓజోన్) దక్షిణ భారత దేశంలో, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, హైదరాబాద్ మరియు విశాఖపట్నంలలో తమ ట్రేడ్‌మార్క్ ఇతర మేధో సంపత్తి హక్కులతో పాటుగా తమ బ్రాండ్ యొక్క అనధికారిక వినియోగంను అడ్డుకోవటానికి చట్టపరమైన చర్యలను చేపట్టింది. ఇటీవల కంపెనీ తమ ట్రేడ్‌మార్క్ ఓజోన్, ఓజెన్‌ను అనధికా రికంగా పలు సంస్థలు వినియోగిస్తున్నాయని అనేక సందర్భాలను నివేదించింది. దీంతో ఓజోన్‌కి అనుకూలంగా కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

చంద్రబాబు పాలన అంటేనే రామ రాజ్యం

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర- విశాఖపట్నం: చంద్రబాబు పాలన అంటేనే రామరాజ్యమని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అభివర్ణించారు. ప్రజలకు ఎక్కడ కష్టాలు ఉంటే అక్కడ పెద్ద కొడుకు మాదిరిగా చంద్రబాబు వ్యవహరించి ఆ కష్టాలను కడతేరుస్తున్నారన్నారు. శుక్రవారం ఉదయం భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు వయసును కూడా పక్కనపెట్టి ప్రజల కోసం కష్టపడుతుంటే చూసి తట్టుకోలేని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. వైయస్ జగన్ అసమర్థ పాలన వల్లే బుడమేరు ముంపు ఏర్పడిందని.. విజయవాడలో లక్షలాదిమంది ప్రజలకు శాపంగా మారిందన్నారు.

మరోవైపు పవన్ కళ్యాణ్ కోసం అవాకులు చవాకులు పేలుతున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ విజయవాడకు వచ్చి సహాయ పనులలో పాల్గొంటే .. ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదన్నారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ నేత్రుత్వం వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ 6 కోట్ల రూపాయలను సాయంగా ప్రకటించారన్నారు.

విలేకరులు సమావేశంలో డాక్టర్ వప్పూర్ నికుంజ్, ఆడారి ఉమా శంకర్, గండిబోయిన పోలరాజు, కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, యానపు శ్రీనివాసరావు, వియ్యపు పోతురాజు, కందుల సుందర్రావు, చరకల రమణ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్లో ట్రాఫిక్ కిటకిట...
పండగ రద్దీతో ట్రాఫిక్ పోలీసులకు అవస్థలు....

విశాలాంధ్ర - ఆనందపురం: వేముల జంక్షన్లో శుక్రవారం వాహనాల రద్దీతో తీవ్రమైన ట్రాఫిక్ ఏర్పడింది. వినాయక చవితి పండగ నిమిత్తం బయట ప్రదేశాలకు వెళ్లే వాహనదారులు మార్కెట్ లో క్రయవిక్రయాలు జరుపుకునేవారు ఎక్కువ రావడంతో మార్కెట్లో పండగ వాతావరణం నెలకొంది శుక్రవారం తెల్లవారుజాము నుండే వాహనాల రద్దీతో ఆనందపురం మహాత్మా గాంధీ పువ్వులు మార్కెట్ సందడిగా మారింది. అనందపురం నుండి బోయపాలెం వరకు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను నివారిస్తున్నప్పటికీ రద్దీ ఎక్కువ అవడం పోలీసులకు సవాలుగా మారింది. ఉదయం నుండి రాత్రి వరకు పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించే పనిలో నిమగ్నమయ్యారు. విశాఖపట్నం నుండి వాహనాలు ఆనందపురం బ్రిడ్జి కింద గుండా వెళ్లడం వల్ల అధికమేర ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. పండగ సమయంలో అయితే తీవ్రమైన ఇబ్బ ందులు పడుతున్నామని గంటల తరబడి రోడ్డుపైనే వేచి ఉండ వలసి వస్తుందని కాబట్టి సంబంధిత నేషనల్ హైవే అధికారులు చొరవ తీసుకొని వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రోడ్డుకు సరైన మార్గం అన్వేషించాలని కోరుతున్నారు.

సొసైటీ భూముల పేరిట మోసం...
10 మందిపై కేసు నమోదు చేసిన పెందుర్తి పోలీసులు

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖలో విలువైన స్థలాలపై కన్ను పడితే వేరొకరి భూమిని సొసైటీ భూమిగా చూపించి, తప్పుడు డాక్యుమెంట్లతో దఫాదఫాలుగా రూ. 1.20కోట్లు తీసుకుని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన వారిపై బాధితుడు నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించగా ప్రీ లిటిగేషన్ ఫోరం ద్వారా కేసు నమోదుకు ఆదేశించారు. దీంతో పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి గవర జగ్గయ్యపాలెంకు చెందిన కాంగ్రేగుల సత్యనారాయణ తన దూరపు బంధువు తనకాల చలపతి రావుతో కలిసి నూకాంబిక కన్‌స్ట్రక్షన్స్ నిర్వహిస్తున్నారు. 2019లో శాతవాహన కో-ఆపరేటివ్ సొసైటీ పేరిట దొడ్డి సూర్యారావు, మారిశెట్టి పెద్ద మల్లెపూవు మరికొందరు కలిసి సత్యనారాయణ, చలపతిరావును ఆశ్రయించారు. సత్తివానిపాలెం సమీప సర్వే నంబర్ 325/1, 2లలో ఏ.08.73 సెంట్ల స్థలానికి సంబంధించి కేవలం రూ. 1.20కోట్లు చెల్లిస్తే కోర్టు ద్వారా స్థలం సొంతమైపోతుందని, సొసైటీ సభ్యులే జీపీఏ చేస్తారని నమ్మబలికారు. అనంతరం సదరు స్థలంపై 40:60గా వాటాలు దక్కుతాయని చెప్పారు. దీంతో సత్యనారాయణ, చలపతిరావు అలాగే చేశారు. బ్యా%శీ%కు ద్వారా రూ. 80లక్షలు, నగదుగా మరో రూ. 40లక్షల్ని దొడ్డి సూర్యారావు ఖాతాలకు (మొత్తం రూ. 1.20కోట్లు) చెల్లించారు. వాస్తవానికి ఇలా సొంత ఖాతాలకు డబ్బు జమ చేయించుకోవడం నేరం. ఈ నేపథ్యంలో గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తప్పుడు డాక్యుమె%శీ%ట్లతో రిజిస్ట్రేషన్ కూడా చేయించేశారు. సత్యనారాయణ, చలపతిరావుకు చెరో 01.60సెంట్ల మొత్తం 3.20సెంట్లు దఖలు పడింది.

తమకు దఖలు పడిన స్థలంలో లే అవుట్ వేద్దామనుకునేసరికి ఆ స్థలం దొడ్డి సూర్యారావు తదితరులు చెప్పినట్టుగా సొసైటీ భూములు కావని, దాడి శ్రీరామకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన భూములుగా తేలింది. అంతే కాకుండా ఏమీ జరగకుండానే జరిగినట్టుగా తగాదాలు సృష్టించి తిరిగి బాధితులపైనే కేసులు పెట్టించే ప్రయత్నం చేశారు. దీంతో సంబంధం లేని, వివాదాస్పద భూముల్ని చూపించి, అక్రమ సంఘం ఒకటి ఏర్పాటు చేసి, తప్పుడు ఖాతాలతో చలామణి అయినట్టు బాధితుడు గుర్తించి పోలీసుల్ని ఆశ్రయించారు. తమకు తెలియకుండానే తమ పేరిట ఉన్న జీపీఏను కూడా రద్దు చేయించారు. ఈ ఘటనలో చలపతిరావు కంటే సత్యనారాయణ అధికంగా మోసపోయాడని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. దీంతో గత జులై 29న బాధితులు సీపీని ఆశ్రయించగా ప్రీ లిటిగేషన్ ఫోరం ద్వారా పెందుర్తి పోలీసులకు కేసు అప్పగించారు. ఈ మేరకు దొడ్డి సూర్యారావు, కర్రి గణేశ్వర రావు, మారిశెట్టి పెద్ద మల్లె పూవు, శరగడం నాగ అప్పారావు, ఏ. గణేష్, పి.సూర్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, ఎన్. సన్యాసిరావు, టీ.శ్రీనివాస్, ఎం. ఎస్. పెంటయ్య నాయుడు తదితరులపై 318 (4), రెడ్ విత్ 61(2) బీఎన్ఎస్ చట్టం ప్రకారం పెందుర్తి పోలీసులు మోసం కేసు నమోదు చేశారు.

ఇంటింటా మట్టి గణపతినే పూజిద్దాం
హైవే వెంచర్స్ ఆధ్వర్యంలో
10 వేల మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఇంటింటా మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరిద్దామని రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కింజరాపు ప్రభాకర్ పిలుపు నిచ్చారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని నగరంలోని సీతమ్మధారలో ఉన్న హైవే వెంచర్స్ రియల్ వ్యాపార సంస్థ ఆధ్వర్యంలో 10 వేల మట్టి వినాయక ప్రతిమలు,పూజా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కింజరాపు ప్రభాకర్, 14వ వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,మట్టి గణేశ్ విగ్రహాలనే పూజిద్దామని చెరువులను, నది జలాలను, సముద్ర తీరా ప్రాంతాలను,పర్యావరణన్ని శుభ్రంగా ఉంచుకుందాం'అని వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడెందుకు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానం అని మనకు జీవాన్ని,జీవితాన్ని, మనుగడని ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయకచవితి ద్వారా లభిస్తోందని,మట్టి వినాయకుడిని మాత్రమే పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా గడచిన మూడేళ్లుగా హైవే వెంచర్స్ సంస్థ తరఫున కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ చింతాడ హేమారావును వారు అభినందించారు. అనంతరం హేమారావు మాట్లాడుతూ వ్యాపారంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువలో ఉన్నామని అన్నారు. వ్యాపార లాభాలలో కొంత సమాజ సేవకే ఉపయోగిస్తున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం వినాయక చవితికి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అలాగే అయ్యప్ప భక్తుల అన్న సమారాధనకు సంస్థ తరఫున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ప్రజాసేవ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బ్రాంచ్ మేనేజర్లు రమణారావు, వైదేహి మాధవి, డైరెక్టర్లు చింతాడ ఢిల్లీ శ్వరరావు, పెనుమర్తి సురేష్, హరీష్, చిన్న బాబు, గణేష్, శ్రీనివాస్, రామకృష్ణ, లోకనాథం, శాంతి, ప్రసన్న,మౌనిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు వినియోగించండి...
పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడండి అంటూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ విశాఖ ప్రజలకు పిలుపు నిచ్చింది. ఈ మేరకు ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. జర్నలిస్టులతో పాటు వివిధ వర్గాల ప్రజలకు విగ్రహాలను అందించారు .తొలిదశ నుంచి ఏపీయూ డబ్ల్యుజె సమాజ హిత కార్యక్రమాలు విశాఖలో నిర్వహిస్తుంది .అందులో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టులకు పంపిణీ చేయడంపై స్థానికులు అభినందించారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వాల్మీకి నాగరాజు చందు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ సభ్యులు రావులవలస రామచంద్రరావు, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కె. చంద్రమోహన్, ఈసీ మెంబర్ వాసుపిల్లి, అప్పలరాజు ఏపీయూ డబ్ల్యూజే ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సురేష్, కిరణ్, ఎల్లాజి, అవతార్, ఉషారాణి, పృథ్వి, కమలుద్దీన్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

జిప్సా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర - గాజువాక: జిప్సా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పాతగాజువాక గ్రీన్ ఆపిల్ హెూటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసిన విశాఖపట్నం ప్రాంతీయ విద్యా సంచాలకులు బి.విజయ్ భాస్కర్ ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సభ్యులను ఉద్దేశించి మాట్లా డుతూ కాలనుగుణంగా జరుగుచున్న మార్పులకు, అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు భోదనా ప్రమాణాలు నేర్చుకుంటూ విద్యా బోధన జరగాలని అప్పుడు మాత్రమే విద్యార్థులకు సరైన భోదన చేసి మంచి ఉపాధ్యాయులుగా పేరు సంపాదించగలరని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన జిప్సా అధ్యక్షుడు భాస్కర రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవిత విశేషాలు తెలియజేస్తూ ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఉపాధ్యాయుడు బోధించాలని తెలిపారు. విశిష్ట అతిధులుగా విచ్చేసి గాజువాక, పెదగంట్యాడ, ములగాడ మండల విద్యా శాఖాధికారులు ఎం.సునీత, కె.రమణాజీ, యల్.వెంకటరావులు కూడా పాల్గొని మాట్లాడుతూ ఒక దేశ నిర్మాణం, ప్రగతి, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్దేశించబడుతుందని కనుక ప్రతీ ఉపాధ్యా యుడు విలువలతో కూడిన విద్యా బోధన చేయాలని సూచించారు. అనంతరం జిప్సా కార్యవర్గంలో సీనియర్ సభ్యులు, జిప్సా అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న సాగర్ ఇయమ్ స్కూల్ జె రమేష్ నాయుడు, విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్ కె.సత్యన్నారాయణ, బాపూజీ విద్యాలయం యమ్.సత్యన్నారాయణ, శరత్ ఇయమ్ స్కూల్ ఏ.రాము, కుమార్ టాలెంట్ స్కూల్ జి ప్రశాంత్ కుమార్, రాజీవ్ విద్యా నికేతన్ యస్ వెంకటరావు లను అతిధులు మరియు జిప్సా సంఘ సభ్యులు చేతులు మీదుగా పూల మాలలు, దుస్సాలు వలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిప్సా కార్యదర్శి గిరీష్ శ్రీనివాస్, గౌ అధ్యక్షుడు శోభన్ బాబు, సలహాదారు జగ్గారావు, కోశాధికారి శ్రీనివాస రావు, బాబురావు, వాసుదేవరావు, సత్య, మురళీ సుందర్, రవికుమార్, విజయ్, పరశురామ్, స్వామి తదితరులు వివిధ పాఠశాలల కరెస్పాండంట్స్ సుమారు 120మంది వరకు పాల్గొన్నారు. అనంతరం అందరు కలిసి విందు ఆరగించారు.

సింహాద్రిపై 13 నుండి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం: పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి పవిత్రోత్సవాలు సెప్టెంబర్ 5నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబందించి వైదిక పెద్దలు, ఆలయ అధికారులు సిద్ధమౌతున్నారు. వచ్చే నెల13వ తేది నుండి 17వ తేది వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ వైదిక, అధికార వర్గాలు తెలిపాయి. తేది 13.09.2024 శుక్రవారం, తాయార్ సన్నిధిని సహస్రనామార్చనం, స్వామి వారి తిరుపవిత్రోత్సవం ప్రారంభం. తేది 14.09.2024 ఏకాదశీ, పవిత్రాధివాసం, పవిత్ర ప్రతిష్ట, తేది 15.09.2024 ఆదివారం, పవిత్ర సమర్పణం. తేది 16.09.2024 పూర్ణాహుతి, పవిత్ర విసర్జనం. తేది 17.09.2024 శ్రీ స్వామివారి మాస జయంతి, ఏకాంత స్నపన తిరుమంజనం, పవిత్రోత్సవం పూర్తి, కన్యాసంక్రమణం. తేదీ. 18.09.2024 దీ వరకు శ్రీస్వామి వారి తిరు పవిత్రోత్సవాలు సందర్భముగా సుప్రభాతం, ఉదయం ఆరాధనం టిక్కెట్లు, సహస్రనామార్చనం, ఆర్జిత గరుడ సేవ, నిత్య కళ్యాణం, శ్రీలక్ష్మీ నారాయణ వ్రతములు, వేద ఆశీర్వచనం, అన్నప్రాశనం, అక్షరాభ్యాసం, నామకరణాది సేవలన్నీ రద్దు చేయబడును. పవిత్రోత్సవాలు సందర్భంగా స్వామివారికి భక్తులు కానుకలుగా సమర్పించిన బంగారు తులసి పత్రమాల స్వామివారికి, ఆండళ్ అమ్మవారికి బంగారు నగలును అలంకరించమని కార్యనిర్వాహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి అర్చక స్వాములుకు సూచనలు ఇచ్చారు. ఈనెల 8వ తేదీన (ఆదివారం) స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా స్వాతి హెూమంఅత్యంత వైభవముగా జరుగును .స్వాతి హెూమంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనే భక్తులు ఆన్లైన్లో www.aptemples.ap.gov.in వెబ్ సైట్ ద్వారా 2500 /- రూటీ టికెట్ కొనుగోలు చేసి పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని పాల్గొనవచ్చును . ప్రత్యక్షంగా వచ్చే భక్తులు సౌకర్యార్థం కొండపైన పి ఆర్ ఓ ఆఫీస్ నందు టికెట్లు ఇవ్వబడును.